17 వ వసంతంలోకి
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 30 జనవరి 2024
పేజీలు : 9

## తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన

- నిస్వార్థ సేవలకు మారుపేరు మేడిపల్లి ఫ్యామిలీ
- నియోజకవర్గంలోని గ్రామాలు, తాండాల సమగ్రాభివృద్ధికి శాయశక్తులా కృషి
- మహిళా సమాఖ్య భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 29): షాద్‌నగర్ నియోజకవర్గంలోని గ్రామాలు, తాండాల సమ గ్రాభి వృద్ధికి శక్తివంతం లేకుండా కృషి చేస్తానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రి ఎను ముల రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన ఆలరం భమైందని మిగతా 2లో

## అసెంబ్లీ ఎన్నికల ప్రతీకారం పార్లమెంటులో చూపాలి

- రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి
- బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



పరిగి. మేజర్ న్యూస్ (జనవరి 29). అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి ప్రతీకారం పార్లమెంటు ఎన్నికలో సత్తా చాటాలని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ అన్నారు. సోమవారం పరిగి పట్టణంలో పరిగి నియోజకవర్గస్థాయి టిఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు... గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పరిగి నియోజకవర్గానికి వచ్చినప్పుడు పార్టీ నాయకుల జ్యూస్ చూసి మహేష్ రెడ్డి గెలుపు తథ్యమని భావించానని అన్నారు. మహేష్ రెడ్డి గెలుపు పై ధీమా ఉండేనని కానీ ఎన్నికల్లో ఏం జరిగిందో గాని ఓటమి పాలు కావడం జరిగింది అన్నారు. మిగతా 3లో

# కాంగ్రెస్‌వి 420 హామీలు

- బలమైన ప్రతిపక్ష హోదాలో ప్రజల కోసం కొట్లాడుతాం
- 14ఏళ్ల పాటు ఢిల్లీలో పదేళ్ల పాటు గల్లీలో ఉరికిన కారు
- పార్లమెంట్ ఎన్నికల్లో 100స్పీడ్‌తో ఉరుకుతుంది
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ప్రతి ఎన్నికల కోసం మనం కష్టపడాలి
- ఎంపీ రంజిత్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 29) ః కాంగ్రెస్ 420 హామీలు నెరవేర్చే వరకు ప్రతిపక్ష హోదాలో ప్రజల కోసం కోట్లాడుతామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. ఈసందర్భంగా కార్యకర్తలనుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ.... 14ఏళ్ల పాటు కారు ఢిల్లీలో ఉరికిందని, పదేళ్లల్లో గల్లీగల్లీలో తిరిగిందన్నారు. కారు సర్వీసింగ్‌కు వెళ్లిందని, ఎంపీ ఎన్నికల్లో వంద స్పీడ్‌తో దూసుకెళ్తుందని తెలిపారు. పదేళ్లు అధికారం ఇచ్చిన తెలంగాణ ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. 2014 నుండి కసిగా పనిచేశామని, తెలంగాణను పాలించే సత్తా ఉందా అనే వారికి సమాధానం చెప్పే విధంగా పనిచేశామన్నారు. బలమైన ప్రతిపక్షా హోదాలో ప్రజల కోసం కోట్లాడుతామన్నారు. తెలివి, బలమైన నాయకుడు కేసీఆర్ అసెంబ్లీలో అడుగుపెట్టి ప్రతిపక్షా హోదాలో నిలదీస్తే పనులు జరుగుతాయని తెలిపారు. మిగతా 2లో

# లీజు ఒకచోట... తవ్వకం మరో చోట...

- మారేపల్లి గ్రామంలో అక్రమ సుద్ద తవ్వకాలు
- సర్వే నెంబర్ 18 ప్రభుత్వ భూమిలో లీజుల పేరిట మోసం
- బౌండరీలు ఫిక్స్ చేయకుండానే తవ్వకాలు
- మామూళ్ళ మత్తులో మైన్స్ అధికారులు
- లీజు ఓవర్ ల్యాప్ అయినా అంతా సరిగానే ఉందంటున్న అధికారులు





పెద్దేముల్,మేజర్‌న్యూస్(జనవరి29)ః పెద్దేముల్ మండల పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 18 లో సుద్ద నిక్షేపాలు ఉన్నాయి. దీంతో సుద్ద వ్యాపారులు కొందరు లీజులు పొందారు.కాగా వారు లీజు ను పొందిన స్థానంలో సుద్ద తక్కువగా ఉందని గ్రహించిన అక్రమార్కులు ఎక్కడ బాగా నిక్షేపాలు ఉన్నాయో అని, ముందుగా మిషన్ ద్వారా కనుక్కొని అక్కడ తవ్వకాలను చేపట్టి సొమ్ము చేసుకుంటున్నారు.సంవత్సరం క్రీతం, వారు లీజు వేసిన స్థానం లో తవ్వకాలు చేపట్టగా, అదే గ్రామానికి చెందిన కొందరు బడా వ్యాపారులు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు కూడా చేసుకున్నారు. ఇప్పుడు సుద్ద నిక్షేపాలు ఎక్కువగా ఉన్న ప్రదేశాన్ని ఎంచుకొని ఇప్పుడు తాజాగా ఇద్దరు బడా నేతలు కుమ్మక్కై (లోపాయి కారి ఒప్పందం ) చేసుకొని భారీ యంత్రాలు కలిగిన ఒక మధ్యవర్తికి అప్పాజెప్పారు. అదే అదునుగా తమ ఇష్టం వచ్చిన చోట తవ్వకాలు జరిపి సొమ్ము చేసుకుంటున్నారు. లీజు ఓవర్ ల్యాప్ అయినా గాని అధికారులు మాత్రం తూ తూ మంత్రంగా తనిఖీలు జరిపి అంతా సరిగానే ఉన్నట్టు చెప్పడం, బడా నేతలు మాత్రం అవసరం అయితే నక్షను సహితం మారుస్తాం అన్న ప్రగల్భాలు పలుకుతున్నారు. దీన్ని బట్టి అర్థం చేసుకోవొచ్చు అధికారుల అందండలు వారికి ఎంత మేరా ఉన్నాయో.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అట్టి అక్రమ తవ్వకాలను అరికట్టాలని పలువురు కోరుకుంటున్నారు. అవసరం అయితే ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకె ళ్తామని వారి అక్రమాలకు అడ్డు కట్ట వేస్తామని పలువురు తెలిపారు.

## జంతు హింసకు పాల్పడకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉండాలి

-జంతు సంరక్షణ పక్షోత్సవాల కరపత్రాలు,పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి29)ః జంతు హింసకు పాల్పడకుండా, జంతువుల పట్ల కరుణతో ఉంటూ వాటిని సంరక్షించవలసిన అవసరం ప్రతి పౌరునిపై ఉందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు.దేశ వ్యాప్తంగా జంతు సంరక్షణ పక్షోత్సవాలు ఈనెల 14 నుండి 30 వరకు జరుపుకుంటున్న సందర్భంగా ఆయన కాన్ఫరెన్స్ హాల్ లో జంతు సంరక్షణ పక్షోత్సవాల కరపత్రాలను, పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వికారాబాద్ జిల్లా లో జంతు సంరక్షణ కొరకు సేవచేయు వారికి , స్వచ్ఛంద సంస్థలకు ప్రతి పౌరుడు సహకరించాలని అన్నారు. తద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడాలని,వన్యప్రాణులు కనిపించినట్లయితే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చి వాటిని సురక్షిత అటవీ ప్రాంతానికి తరలించేందుకు సహకరించాలని అన్నారు.పక్షులు నివసించే ఆవాసాలైన వృక్షాలను నరకరాదని ఆయన సూచించారు. మిగతా 6లో

# కాంగ్రెస్‌వి 420 హామీలు

**మొదటిపేజీ తరువాయి...** పదేళ్లు కసితో, కమిట్‌మెంట్‌తో పనిచేశామని, దేశంలోనే తెలంగాణ నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. అందర్ని సమన్వయం చేయడంలో కొంతలోపం జరిగిందని, భయంకరమైన ఓటమి ఏమి జరగలేదన్నారు. 39సీట్లు గెలుచుకున్నామని, 14సీట్లు దగ్గరలోకి వచ్చి ఓటమి చెందామన్నారు. ఆరున్నర లక్షల ఆటో డ్రైవర్లు వచ్చిన మార్పుపై తిట్టుకుంటున్నారని తెలిపారు. ఇప్పటి వరకు రెండెకరాల వరకే రైతుబంధు వచ్చిందని, రైతులు బాధలో ఉన్నారని, డిసెంబర్ 9న ఇస్తా అన్న రైతుబంధు 15వేలు ఎక్కడా అని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. రూ.7వేల500 కోట్లు 70లక్షల మంది రైతులకు గత ప్రభుత్వంలో పెట్టుబడి సమయానికి అకౌంట్‌లో పడేవని తెలిపారు. కాంట్రాక్టర్లతో మీటింగ్ పెడుతారు.... కానీ రైతులకు రైతుబంధు డబ్బులు ఎందుకు ఇవ్వారని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్‌లో పచ్చి అబద్దాలు మాట్లాడారని, రైతుబంధు అడిగితే చెప్పుతో కోడుతామన్న కాంగ్రెస్‌ను మన ఓటుతో కొట్టి ఇంటికి పంపాలన్నారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం సామాన్య కార్యకర్త మాట్లాడేదానికంటే అధ్వానంగా ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి వస్తారని, కాంగ్రెస్ 420హామీలపై నిలదీస్తారని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఎలా అమలు చేస్తారు.... ఎప్పుడు అమలు చేస్తారు....అని అడుగుతుంటే తమపై లేనిపోని ఆరోపణాలు చేస్తున్నారని మండిపడ్డారు. క్వింటాళ్లుకు రూ.500బోనస్ ఎటుపోయిందని, మహాలక్ష్మి పథకం కోసం కోటి57లక్షల మంది మహిళలు ఎదురుచూస్తున్నారని, వారందరికి రూ.2500ఇవ్వాలన్నారు. మహాలక్ష్మి పథకానికి కొర్రీలు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. వచ్చే నెల కరెంట్ బిల్లు సోనియాగాంధీ కడుతారా....రేవంత్‌రెడ్డి కడుతారా, పార్లమెంట్ కోడ్ రాకముందే హామీలకు జీవోలు విడుదల చేసి అమలు చేయాలని తెలిపారు. హైదరాబాద్‌ను బంగారంగా తీర్చిదిద్దామని, హైదరాబాద్‌లో గజం స్థలం ఉన్న అదృష్టవంతులేనని తెలిపారు. భయపడేది లేదు.... బెదిరేది లేదు.... చాకులాంటి నాయకులు బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు గ్రామస్థాయి నుంచి కమిటీలు వేసుకుని పార్టీని పటిష్టం చేసుకుందమన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన తాను అండగా ఉంటానని తెలిపారు. పార్టీలో పోయేవాళ్లను పోనిద్దామని ఉన్న నాయకులను కాపాడుకుని చాకులాంటి నాయకత్వాన్ని తయారు చేసుకుందామని చెప్పారు. బీజేపీ దేశానికి, రాష్ట్రానికి చేసిందేమి లేదన్నారు. బీజేపీ వచ్చాకనే మనం బొట్టు పెట్టుకోవడం నేర్చుకున్నాం.... అనే విధంగా మాట్లాడుతున్నారని, ఐటీఐఆర్‌పై బండి సంజయ్ ఒక మాట కూడా మాట్లాడలేదన్నారు. తెలంగాణ కోసం పార్లమెంట్‌లో కొట్లాడేది బీఆర్ఎస్ నాయకులేనని తెలిపారు. వ్యక్తిగత విభేధాలు పక్కన పెట్టి పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. వరుసగా ఎన్నికలు ఉన్నాయని, పార్లమెంట్‌లో గట్టిపునాది వేసుకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు అవకాశాలు సులువుగా ఉంటాయన్నారు. పొరపాట్లను సవరించుకుని ముందుకు వెళ్దామని సూచించారు.

### ప్రతి ఎన్నికల కోసం మనం కష్టపడాలి : ఎంపీ రంజిత్‌రెడ్డి....



ప్రతి ఎన్నికల కోసం మనమంతా కష్టపడితే గెలుపు సాధ్యమవుతుందని ఎంపీ రంజిత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాడాలని తెలిపారు. కాంగ్రెస్ గెలుస్తుందని కలలో కూడా వారు అనుకోలేదన్నారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగున్నందున అప్పుడు మనకు అప్పులు ఇచ్చారని ఈసందర్భంగా గుర్తుచేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు లక్ష కోట్లు కావాలన్నారు. గెలుపు ఓటములు సహాజమని, పార్లమెంట్ ఎన్నికల్లో మన బలం, మన బలగం చూపించాలన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఫిబ్రవరి 1న అసెంబ్లీలో అడుగుపెడుతున్నారని, ప్రతిపక్షంలో కోట్లాడడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాబోయే రోజుల్లో అద్భుతాలు జరుగుతాయన్నారు. ఏ ఎన్నికలు వచ్చిన కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ దొంగ హామీల గురించి ప్రజలకు వివరించాలన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారని, ఆయన త్వరగా కోలుకోవాలని తెలిపారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.... షాబాద్‌కు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమని, అభివృద్ధితో ముందుకెళ్దామని తెలిపారు. ఈకార్యక్రమంలో యువనేత కార్తీక్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మెన్ పి.కృష్ణారెడ్డి, ఎంపీపీలు గోవర్ధన్‌రెడ్డి, నక్షత్రం, జడ్పీటీసీలు మాలతీకృష్ణారెడ్డి, పట్నం అవినాష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, ఉద్యమనాయకులు దేశమల్ల ఆంజనేయులు, సర్పంచులు సామ మాణిక్యరెడ్డి, మల్లారెడ్డి, మోహన్‌రెడ్డి, నరహరిరెడ్డి, జహంగీర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

### రైతులు సహకరించనందునే

# బిటి రోడ్డు అసంపూర్తి

- బిటి నిర్మాణం పూర్తిచేసిన పనులకే కాంట్రాక్టర్‌కు ప్రభుత్వం ద్వారా బిల్లులు చెల్లించాం
- సూర్య దినపత్రిక కథనంపై మాడ్గుల పి.ఆర్. ఏ.ఇ సూర్యవంశీ వివరణ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 29): బ్రాహ్మణపల్లి - నల్లజెర్వు గ్రామాల మధ్య అసంపూర్తి బిటిరోడ్డుకు అధికారులు బిల్లులెలా చెల్లించారంటూ స్థానికులు లేవనెత్తిన సందేహాల మేరకు సోమవారం సూర్యదినపత్రికలో వెలువడిన కథనానికి పంచాయతిరాజ్ ఇంజనీరింగ్ శాఖ మాడ్గుల మండల అసిస్టెంట్ ఇంజనీర్ సూర్యవంశీ స్పందించి ఫోన్‌ద్వారా మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ నల్లజెర్వు - బ్రాహ్మణపల్లి మధ్య రోడ్డుపై బిటి నిర్మించకుండ వదిలిన స్థలంలో నీటి పారుదలను దృష్టిలో ఉంచుకొని కల్వర్టు నిర్మాణం చేయాల్సి వుందని, అందుకు అవసరమైన పైపులు, నిర్మాణ సామాగ్రి తెచ్చి నెలలు గడిచినప్పటికి రోడ్డు పక్కన భూముల రైతులు కల్వర్టు నిర్మాణానికి ఒప్పుకోకపోవడంతోనే బిటి నిర్మించకుండ కాంట్రాక్టర్ వదిలేసినట్లు తెలిపారు. ఈ రెండు గ్రామాల మధ్య సుమారు 60మీటర్ల మేర బిటి అసంపూర్తిగా మిగిలేందుకు కేవలం రోడ్డుపక్క భూముల రైతులు సహకరించకపోవడమే కారణమని, సదరు రైతులతో స్థానిక సర్పంచ్ పలుమార్లు సమావేశమై నచ్చజెప్పజూసినా వారు ససెమిరా అన్నట్లు ఏ.ఇ. వివరించారు. రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్‌కు సైతం నిబంధనల మేరకు బిటి పూర్తిచేసినంతవరకే ప్రభుత్వం ద్వారా బిల్లులు చెల్లించడం జరిగిందని, ప్రజలెవరు అపోహలకు గురికావద్దని ఏ.ఇ సూర్యవంశీ కోరారు..

## విద్యార్థులకు ప్రేరణాత్మక తరగతులు




ఆమనగల్లు మేజర్ న్యూస్ జనవరి 29 : ఆమనగల్ పట్టణంలో ఐదు మండలాలకు చెందిన ప్రైవేటు పాఠశాలలలో చదువుకుంటున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సోమవారం శ్రీ వాగ్దేవి జూనియర్ కాలేజీ బాలాపూర్ వారి సౌజన్యంతో భవాని గార్డెన్ లో ప్రేరణత్మక తరగతులు నిర్వహణ కార్యక్రమాన్ని ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా మోటివేటర్ గంప నాగేశ్వరరావు, భువనగిరి ఫణి పవన్ శాస్త్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షలలో పదికి పది మార్కులు ఎలా సాధించాలని విషయాలపై ప్రేరణత్మక సూచనలు చేశారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా ట్రస్మా అధ్యక్షుడు సిద్దాల బీరప్ప హాజరై విద్యార్థులకు ఒత్తిడి లేని ప్రిపరేషన్ పై పలు సూచనలు సందేహాలను అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ సంఘం నాయకులు పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



### తెలంగాణ రాష్ట్రంలో

# కాంగ్రెస్ ప్రజాపాలన

**మొదటిపేజీ తరువాయి...**

అన్నివర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పథకాలు రూపొందించి పకడ్బందీగా అమలుచేస్తుందని ఆయన పేర్కొన్నారు.నందిగామ మండలం అప్పారెడ్డిగూడ గ్రామంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే దివంగత మేడిపల్లి రాందేవ్‌రెడ్డి సతీమణి సరోజినీ దేవి స్మారకార్థం నిర్మించిన మహిళా సమాఖ్య భవన ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. అప్పారెడ్డి గూడ సర్పంచ్ జె.కె. నర్సింహులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై భవనాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నీతికి,నిజాయితీకి, సేవాగుణానికి మారుపేరు మేడిపల్లి కుటుంబమన్నారు. నిలువ నీడలేని నిరుపేదలకు ఉదార స్వభావంతో ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ భవనాలకు స్థలాలు కేటాయించి మానవతా మూర్తులుగా మేడిపల్లి కుటుంబీకులు వెలుగొందారని కొనియాడారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన మొదలైందని, రాజకీయాలకు, వివాదాలకు, భేషజాలకు వెళ్లకుండ సమస్యలపై సమిష్టిగా చర్చించి పరిష్కరించుకుందామని గ్రామస్తులకు హితువు పలికారు. గోరంత సమస్య ఉంటే కొండంతా చేయొద్దని, ఏ సమస్య ఉన్న తెల్ల కాగితంపై రాసి ఇవ్వండి వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామనీ ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెవులపల్లి ప్రతాప్‌రెడ్డి, ఎంపిపి ప్రియాంకశివశంకర్‌గౌడ్ , మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్, నాయకులు మేడిపల్లి రవీందర్ రెడ్డి, తాండ్ర అశోక్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత కాశీనాథ్ రెడ్డి, ఎంపిటిసిలు కాట్నాలత, కొమ్ముకృష్ణ , చంద్రపాల్ రెడ్డి , దేపల్లే కుమారస్వామి గౌడ్, ఉమ్మడి మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు జంగ నర్సింహులు, గొంగల్ల హరినాథ్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు పాండురంగారెడ్డి , అంబటి ప్రభాకర్, ఉప సర్పంచ్ సీతారాం, కాంగ్రెస్ నాయకులు జిల్లెల్ల బాల్ రెడ్డి , బాబర్ అలీ ఖాన్, పసుల బుచ్చయ్య, ఎస్. నవాజ్ రెడ్డి, శేఖర్ గౌడ్, ఎస్.వెంకటరెడ్డి, సత్యనారాయణ గౌడ్, భగవాన్ దాస్, మాణిక్యం, ముబారక్, సి మల్లేష్, నవాబ్‌పేట తేజగౌడ్, మంకాల శ్రీశైలం, బుగ్గ శ్రవణ్, సాములయ్య, ప్రభాకర్, దయానంద్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### షాద్ నగర్ ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 29 : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని షాద్నగర్ ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్ కోరారు. మైనర్లకు వాహనాలు ఇస్తే అందుకు బాధ్యులైన వారిపై ట్రాఫిక్ రూల్స్ ప్రకారం కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామని ఆయన అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మైనర్లకు తల్లిదండ్రులు ఇతర కుటుంబ సభ్యులు, వాహనాలు ఇచ్చి రోడ్డుపైకి పంపిస్తే అందుకు బాధ్యులైన వారిపై చర్యలు గైకొంటామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ద్విచక్ర వాహనాలలో ముగ్గురు కూర్చుని వెళ్లవద్దని ఆయన కోరారు. పాఠశాల విడిచిన సమయంలో విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సిగ్నల్ ఉన్నచోటనే రోడ్డు దాటాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండు, లెక్చరర్ కృాఎష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల ప్రతీకారం పార్లమెంటులో చూపాలి



మొదటిపేజీ తరువాయి...

టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కేటీఆర్

ఓడిపోయి ఇంట్లో ఉండే అంతా బాధ లేదని బాధపడి ఇళ్లలో కూర్చునే అంత దెబ్బ మాత్రం ఏం తగలలేదు అన్నారు. 39 సీట్లు ప్రజలు ఇచ్చారని ప్రతిపక్ష హెూదాగా అవకాశం కల్పించారని పేర్కొన్నారు. కొన్ని ప్రభుత్వాలకు ప్రజల నుంచి ఏకత వస్తే ప్రతిపక్ష హెూదా కూడా ఉండదని అన్నారు. మన ప్రభుత్వానికి సంపూర్ణమైన ప్రతిపక్ష హెూదా ను ప్రజలు కల్పించాలని కేవలం 14 సీట్లలో అతి స్వల్ప ఓట్లతో ఓడిపోవడం జరిగిందని ఆ 14 సీట్లు గనక వచ్చినట్లయితే మన పరిస్థితి వేరేలా ఉండేదని పేర్కొన్నారు. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టి పోరాడారని అదే పటిమతోని 2014లో తెలంగాణను సాధించిన ఘనత కేసిఆర్ కు ఉందన్నారు అదే నమ్మకంతో ప్రజలు కేసీఆర్ ను రెండుసార్లు గెలిపించి పరిపాలించేందుకు అవకాశం ఇచ్చారని గుర్తుచేశారు. కారు గ్యారేజ్ కు వెళ్లిందని అనుకుంటున్నారు కేవలం సర్వీసింగ్ చేయడానికి మాత్రమే వెళ్లిందని సర్వీసింగ్ చేసుకొని 100 స్పీడుతో మళ్లీ వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో గట్టిగా బుద్ధి చెప్పాలని ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త గ్రామాలలో కాంగ్రెస్, బీ ఆరెస్ పాలన పై చర్చ జరపాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 50 రోజులు గడిచినప్పటికీ రైతులకు రైతుబంధు పడలేదని రైతులు రైతు బంధు కోసం ఫోన్లు చూస్తూ ఆందోళన చెందుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు10000 ఇస్తున్న టిఆర్ఎ స్ ప్రభుత్వాన్ని కాదని 15000 ఇస్తానన్న రేవంత్ రెడ్డి ఉన్న పదివేలను కూడా రాకుండా చేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రకటించిన 420 హామీల ను అమలు చేసేదాకా వదిలిపెట్టమని హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ లోపాయికారీ ఒప్పందం చేసుకొన్నాయని ఆరోపించారు. నేవీ రాడర్ వల్ల నష్టం జరుగుతుందని ఉద్దేశంతోనే బిఆర్ఎస్ ప్రభుత్వం నిలిపివేసింది అన్నారు. ప్రజాభిప్రాయన సేకరణ చేయకుండా ఏ విధంగా అమలు చేస్తారని ప్రశ్నించారు. పరిగిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో నేవీ రాడార్ వల్ల ఏం జరుగుతుందని ప్రజలకు స్పష్టంగా వివరించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. ఉద్యోగాల పేరుతో ప్రజల ను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని ఒకవేళ నేవీ రాడార్ ఎర్పాటు అయితే అందులో పరిగి ప్రాంతం వారికి కేవలం అటెండర్ ఉద్యోగాలు మాత్రమే కల్పిస్తుందని ఆరోపించారు. వీటి పైన గట్టిగా పోరాటం చేయాలని ఉద్యమించే వారికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. 100 మీటర్ల లోతులో పాతి పెడతా అంటున్నా రేవంత్ రెడ్డి నువ్వు కాదు కదా నీలాంటి వాళ్ళు ఎంతమంది వచ్చినా ఏమి చేయలేరని గులాబీ జెండా ప్రజా గొంతుక అని అన్నారు. బిజెపి పార్టీ రామ మందిరం పేరుతో ఓట్లు వస్తాయని అనుకుం టుందని నిత్యవసర వస్తువులు పెరగడానికి కారణం బిజెపి పార్టీ అని ఎద్దేవా చేశారు. ప్రతి బూతుకు ఒక సోషల్ మీడియా కన్వీనర్ ఉండాలని కాంగ్రెస్, బిజెపి పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో ఎంపీ రంజిత్ రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్ రెడ్డి డాక్టర్ మెతుకు ఆనంద్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన టిఆర్ఎస్ శ్రేణులు.

## బిఆర్ఎస్ ప్రతి ఒక్కరికి అండగా ఉంటుంది

● రోడ్డు ప్రమాదంలో మరణించిన చాకలి రవి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



పూడూరు మేజర్ న్యూస్ (జనవరి 29)ః ప్రతి బీద కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మండల పరిధిలోని మిర్జాపూర్ గ్రామంలో చాకలి రవి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు వారి కుటుంబాన్ని చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి వికారాబాద్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనందులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వారి కుటుంబానికి డిఆర్ఎస్ పార్టీ తరపున రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. గ్రామంలో పర్యటిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరికి టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారి పిల్లల బంగారు భవిష్యత్తుకు చేయూతనిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, ఎంపీపీ మల్లేశం, జడ్పిటిసి మేఘమాల గుప్తా, సర్పంచులు రవి, వినోద్ గౌడ్, ఎంపీటీసీ మస్రాత్, ఆదిల్, బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు రైస్కాన్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ఆయుబ్ ఖాన్, సీనియర్ నాయకులు జావేద్ దయ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం తీసుకువచ్చిన నేవీ రాడార్ స్టేషన్ ను ఆపాలని దామగుండం పరిరక్షణ సమితి అధ్యక్షులు మురలీధర్ దేశ్పాండే నాయకులు వెంకటయ్య రాజేందర్ రామన్న మాదిగ అడ్వకేట్లు కళ్యాణ్ రామ్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు వినతి పత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ... ప్రభుత్వాలు ప్రజల జీవ మునగడకు వారి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తే సహించేది లేదని కాంగ్రెస్ ప్రభుత్వాని హెచ్చరించారు.

## గెలిపించిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు

మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి



షామిర్ పేట,మేజర్ న్యూస్(జనవరి,29):
మేడ్చల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ విజయకేతనం ఎగురవేసిన సందర్భంగా శామీర్ పేట మండలం అలియాబాద్ చౌరస్తాలో సీఎంఆర్ కన్వెన్షన్‌లో విజయోస్తవ(కృతజ్ఞత)సభ నిర్వహించారు. ముఖ్య అతిధిగా మాజీ మంత్రి ఎంఎల్ఏ మల్లారెడ్డి, మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్‌లు హాజరయ్యారు.కార్యక్రమంలో మేడ్చల్ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి, రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సిహెచ్. భద్రారెడ్డి, మున్సిపాలిటీ ఛైర్పర్సన్ లు మర్రి దీపికా నర్సిం హా రెడ్డి,మద్దుల లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ శైలజ విజయనంద రెడ్డి, మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నంద రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండలం సర్పంచ్‌లు,మేడ్చల్ మున్సిపాలిటీ, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు గౌతపూర్ గ్రామ పాలకవర్గానికి సన్మానం



సర్పంచ్‌రాజప్ప గౌడ్

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 29)ః తాండూరు మండలం గౌతాపూర్ గ్రామపంచాయతీ పాలక వర్గానికి, పదవి కాలం ముగించుకున్న సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు పౌర సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆధితులు డిఎల్‌పిఓ, ఎంపీఓ, ఎంపీడీవో, ఎమ్మార్వోలు హాజరువుతన్నట్లు గౌతాపూర్ గ్రామ సర్పంచ్ రాజప్ప గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎస్టీ హాస్టల్స్,ఆశ్రమ పాఠ శాలల్లో విద్యార్థులకు పరిశుభ్రమైన భోజనం అందించాలి

★ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజీ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి29)ః ఎస్టీ హాస్టల్స్,ఆశ్రమ పాఠ శాలల్లో విద్యార్థులకు పరిశుభ్రమైన భోజనం అందించాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజీ తెలిపారు.గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలోని విద్యార్థులు అనారోగ్య బారిన పడకుండా పరిశుభ్రమైన భోజనాలు అందించేందుకు కుక్, కామాటి, నాలుగో తరగతి సిబ్బందికి శుభ్రతపై సోమవారం కలెక్టరేట్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ సిడిపిఓ వెంకటేశ్వరి, వైద్య ఆరోగ్య శాఖ మీడియా అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ డిప్యూటీ తహసిల్దార్ రమేష్ కుమార్‌కు సన్మానం



డిప్యూటీ తహసిల్దార్‌కు సన్మానం చేస్తున్న దృశ్యం.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 29)ఃకుల్కచర్ల డిప్యూటీ తహసీల్దార్ రమేష్ కృషి అభినందనీయమని కుల్కచర్ల సోసైటీ డైరక్టర్ రత్నమ్మ అన్నారు. సోమవారం కుల్కవర్ల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో డీటీ రమేష్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామిణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఇబ్బందులు లేకుండా రెవెన్యూ సేవలను అందించడం అబినందనీయమని పేర్కొన్నారు. ఇబ్బందులు లేకుండా పనులు నిర్వహించే అధికారులను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలి

భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాత్లావత్ గోవింద్ నాయక్



దోమ,మేజర్‌న్యూస్(జనవరి 29)ః ఈవీఎం బ్యాన్ చేసి బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికల నిర్వహించాలని భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాత్లావత్ గోవింద్ నాయక్ తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఈవీఎం ల ద్వారా దేశంలో ఉన్న ఓటర్ల ఓట్లను దొంగలిస్తుందని అందుకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని భారత రాజ్యాంగాన్ని దేశంలో ఉన్న 140 కోట్ల ప్రజల ఓట్లను కాపాడడానికి భారత్ ముక్తి మోర్చా ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు మాన్యులు వామన్ మేశ్రమ్ నాయకత్వంలో ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం 5 లక్షల మందితో ముట్టడించడం జరుగుతుందన్నారు. ఈవీఎంలను బ్యాన్ చేసి బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించేంతవరకు ఉద్యమం కొనసాగుతూనే ఉంటుందన్నారు. అవసరమైతే ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ఈవీఎంలను పలగొట్టడానికి వెనుకాడబోమన్నారు. ఈ ముట్టడి కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఢిల్లీ చేరుకొని 31న జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాత్లావత్ గోవింద్ నాయక్, బీవీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, జివి ఏస్ తాండూర్ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, శివరాం, మహేష్ శీను గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి

## ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన సీపీఎం నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 29): మండలంలో అనేక మంది నిరుపేదలు ఇళ్ల స్థలాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని కందుకూరు రెవెన్యూ డివిజన్ అధికారి సూరజ్‌కుమార్‌కు సీపీఎం నాయకులు వినతపత్రం అందజేశారు. సోమవారం ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తూ .. గతంలో ఇళ్ళ పట్టాలు ఇచ్చారని, కబ్జా చూపింలేదన్నారు. కందుకూరు,నేదునూరు గ్రామాలలో పట్టాలు ఇచ్చిన కబ్జా స్థలం చూపించలేదన్నారు. ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన పేదకులు ఎకరాకు 121 గజాల చొప్పున స్థలాలు ఇస్తామని చెప్పి పట్టా పత్రాలు ఇచ్చిన కబ్జా చూపలేదన్నారు. గత 10 సంవత్సరాల నుండి పేదలు ఇళ్ళ స్థలాల కోసం పోరాటం చేస్తున్నారని, ప్రభుత్వాలలో చలనం లేదన్నారు. ఒకే కుటుంబంలో రెండు, మూడు కుంటుబాలు నివసిస్తూన్నాయని, ఇళ్ళు కట్టుకోవడం కోసం ఆర్థిక స్తోమత లేదని వారి బాధలు అర్థం చేసుకుని ఇళ్ళ స్థలాలు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాంచందర్, నాయకులు బి.శ్రీనివాస్, సాయిలు, యాయ్య, జంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అంకగళ్ళ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాంకు సన్మానం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 29) ః ఎమ్మెల్సీగా ఎన్నికైన ప్రొ.కోదండరాంను తెలంగాణ జన సమితి చేవెళ్ల నియోజకవర్గం యూత్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మోడల్ స్కూల్ అవర్లిబేస్ట్ టీచర్స్ రమేష్, శివకుమార్, శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అవర్లిబేస్ట్ టీచర్స్ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీకి వివరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర యూత్ కో ఆర్డీనేటర్ కోత్త రవి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పల్లె వినయ్‌గౌడ్, శేఖర్, మహేష్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన సీఐ



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 29) : మంచాల సీఐగా బాబ్యా నాయక్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన సీఐ కాశీ విశ్వనాథ్ బదిలీపై మీర్‌పేట్ కు వెళ్లడంతో ఆ స్థానంలో బాబ్యా నాయక్‌ను నియమించారు. ఈ సందర్భంగా మంచాల పోలీస్ స్టేషన్‌కి చేరుకొని ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేస్తామన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీఐకి ఎస్ఐలు రవి నాయక్, లాలయ్య, ఏఎస్ఐ సతీష్ , సిబ్బంది అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చేయూతనందించాలి

## -జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 29) ః ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చేయూతానందించాలని జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని చేవెళ్ల, కౌకుంట్ల, అంతారం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థినీ,విద్యార్థులకు స్టడీ మెటిరియల్ అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఆర్థికంగా వెనుకబడి ఉంటారని, వారి చదువులకు చేయూతానందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆర్థికంగా సహాయం అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 10జీపీఏ సాధించాలన్నారు. స్టడీ మెటిరియల్‌ను సద్వినియోగం చేసుకుని రానున్న పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరుప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# పట్ట భద్రులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

## ఆర్టి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 29); పట్టభద్రులందరూ తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆర్టిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ అన్నారు. వరంగల్ నల్గొండ ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని చంటి ముదిరాజ్ సోమవారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా చంటి ముదిరాజ్ మాట్లాడుతూ.. వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు త్వరలో నేపథ్యంలో సెప్టెంబర్ 1, 2020 సం.. వరకు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణతలు అయిన వారు ఓటు నమోదు చేసుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని అన్నారు. గతంలో పట్టభద్రుల ఎన్నికల్లో ఓటరుగా నమోదు అయ్యి ఓటు హక్కు వినియోగించుకున్నప్పటికీ ఇప్పుడు ఆ ఓటర్ జాబితా చెల్లదని కావున అర్హత కలిగిన వారు అందరూ ఫిబ్రవరి 6లోగా ఆన్లైన్లో కానీ ఆఫ్లైన్లో కానీ ఫారం 18 ద్వారా కానీ సంబంధిత డిప్యూటీ తాసిల్దార్ ఆఫీస్ లో నమోదు చేసుకోవాలని కోరారు.

# పహాడీ షరీఫ్ నూతన ఇన్స్పెక్టర్‌గా గురువారెడ్డి




జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి29): పహాడీ షరీఫ్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పి.గురువారెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఉన్న సీఐ కె సతీష్ సస్పెండ్ అయినా విషయం తెలిసిందే.ఆయన స్థానంలో నూతనంగా గురువారెడ్డి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన ఇన్స్పెక్టర్ గురువారెడ్డికి పహాడీ షరీఫ్ పోలీస్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ. పహాడీ షరీఫ్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు.ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారినీ కఠినంగా శిక్షిస్తామన్నారు.ముఖ్యంగా యువత డ్రగ్స్,గంజాయి మత్తు పదార్థాల లాంటి వాటికి దూరంగా ఉండాలని కోరారు.మత్తు పదార్థాలు వాడిన,అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మోడీ ప్రభుత్వం నూతన వ్యవసాయ చట్టాలను వెంటనే రద్దు చేయాలి

- ఉపాధి హామీ చట్టాలను విస్మరించిన మోడీ
- చింతపట్ల గ్రామంలో ఇంటింటికి కరపత్రాల పంపిణీ
- దేశంలో రాముని పేరుతో ప్రజలను మోసం చేస్తున్న మోడీ
- ప్రజా సంఘాల నాయకులు మధుసూదన్ రెడ్డి. పెరుమండ్ల అంజయ్య



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 29): నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతన వ్యవసాయ చట్టాలను వెంటనే రద్దు చేయాలని రైతు సంఘం నాయకులు బి మధుసూదన్ రెడ్డి. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పెరుమండ్ల అంజయ్య డిమాండ్ చేశారు. సోమవారం యాచారం మండల పరిధిలో చింతపట్ల గ్రామంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల ఫిబ్రవరి 16 గ్రామీణ్ బంద్ కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రజాసంఘాల కార్యకర్తలకు పిలువునిచ్చారు. బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ఏ ఒక్కటి అమలు చేయకుండా విస్మరిస్తున్నదని ఆరోపించారు. ప్రజల్లో వ్యతిరేకతను ప్రజలను తప్పుదోవ పట్టించడానికి అయోధ్యలో రాముని పేరు చెప్పి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అధికారంలోకి రావాలని కలలు కంటున్న మోడీని.. అవి పగటి కలలేనని ఎద్దేవ చేశారు. పది సంవత్సరాలు ఉపాధి హామీ చట్టాలను వ్యవసాయ కూలీలను ఫీల్డ్ అసిస్టెంట్లను మోసాలను ఇప్పటికి మర్చిపోలేక పోతున్నారని మోడీపై మండిపడ్డారు. దేశంలో అయోధ్యలో రాముని పేరు ప్రచారానికి నిర్వహించి పార్లమెంటు ఎన్నికల్లో గెలువు కోసం దేవుళ్లను అడ్డుపెట్టుకోవడం బిజెపి ప్రభుత్వాలను నమ్మొద్దని పిలువునిచ్చారు. కార్మికులు



కర్షకులు ఉద్యోగస్తులు ప్రతి ఒక్కరూ బందులో పాల్గొనాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పి బ్రహ్మయ్య. సర్పంచ్ మండల బాషయ్య. చందు నాయక్. మస్కు అరుణ. సిపిఎం మండల కమిటీ సభ్యులు పిరాటి వెంకటయ్య. శాఖ కార్యదర్శి మెతుకుపల్లి రమేష్. సభ్యులు సిహెచ్ సత్యం. అచ్చన్న నరసింహ. అచ్చన్న రమేష్. మస్క గణేష్. గిరి ప్రభాకర్. మచ్చ జంగయ్య. రాజిరెడ్డి. కృాఎష్ణ. యాదగిరి. భాష. సాయి. ప్రేమ్ కుమార్. రవి .ఆలంపల్లి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# నేడు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాక

## - ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఏనుగు జంగారెడ్డి

కందుకూరు, మేజర్ న్యూస్ ( జనవరి 29): రాష్ట్ర ఐటిశాఖ, వినియోగదారుల, శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నేడు కందుకూరు మండలం దెబ్బడగూడలో పర్యటిస్తారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఏనుగు జంగారెడ్డి సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 11 గంటలకు దెబ్బడగూడ గ్రామంలో రూ.50 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమానికి మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు హజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏనుగు జంగారెడ్డి కోరారు.

# క్రీడాలు చదువుతో పాటు మానసిక ఉల్లాసన్ని ఇస్తాయి

● తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ● మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(జనవరి29):సమాజంలో విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు. సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,జడ్పిటిసి ధారాసింగ్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ... క్రీడలలో క్రీడాకారులకు ఓటమి గెలుపులు సహజం అని క్రీడల పట్ల విద్యార్థులు ఆసక్తి చూపాలని తెలిపారు. క్రీడలకు తమ వంతు సహకారం అందిస్తానని చెప్పారు. తాండూర్ నియోజకవర్గంలో విద్యార్థుల క్రీడల పోటీల కోసం తమ వంతు సహకారం అందిస్తానని సూచించారు. తాండూర్ నియోజకవర్గంలో అన్ని మండలాలలో మండల స్థాయి క్రీడా పోటీలను ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. పాఠశాలలలో విద్యార్థుల మౌలిక వసతుల కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తానని అన్నారు. మండలంలో ఇటువంటి క్రీడలు నిర్వహించడం అభినందనీయమని సంతోషం వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల విద్యను బోధిస్తున్నారని కొనియాడారు క్రీడా పోటీలకు ఉపాధ్యాయులు తమ వంతు సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మధులత శ్రీనివాస్ చారి, తాండూర్ మండల్ జడ్పిటిసి రవి గౌడ్, ఎంపీడీవో లక్ష్మయ్య, తహశీల్దార్ కిషన్, విద్యాధికారి వెంకటయ్య గౌడ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ రియాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, జిల్లా ఉపాధ్యక్షులు న్యాయవాది ఎల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గోపాల్,మాజీ అధ్య క్షుడు నారాయణ్ రెడ్డి తాండూరు ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సింలు, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్యాల ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఉత్తమ్ చంద్, డాక్టర్ సంపత్, జనార్దన్ రెడ్డి, రవిశంకర్, గోపాలకృష్ణ, రాములు నాయక్, షబ్బీర్, ఫిజికల్ డైరెక్టర్స్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

● 10లక్షలతో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(జనవరి29):గ్రామీణ ప్రాంతాల అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు. సోమవారం పెద్దేముల్ మండల పరిధిలోని చైతన్యనగర్ గ్రామంలో ఎంజి ఎన్ఆర్ ఈ జి ఎస్ 10 లక్షల ప్రత్యేక నిధులతో సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పిస్తూ సంక్షేమ పథకాలైన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు నిలుస్తుందని అన్నారు అక్రమాలకు తావు అభివృద్ది దెయంగా పనిచేసి తాండూరు రూపు రేకలు మారుస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ధారాసింగ్, వైస్ ఎంపీపీ మధులత శ్రీనివాస్ చారి, సర్పంచ్ లలిత, ఎంపీడీవో లక్ష్మయ్య, మాజీ సర్పంచులు బాబు సింగ్, నర్సింలు, మాజీ ఎంపిటిసిలు విద్యాసాగర్, కొమ్ము గోపాల్ రెడ్డి, తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శోభారాణి, మండల పార్టీ అధ్యక్షులు గోపాల్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి, నాయకులు కోహీర్ రవిశంకర్, శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, మల్లేశం, మైపూస్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపి డా.గడ్డం రంజిత్ రెడ్డిని

# 2వ సారి భారీ మెజార్టీతో గెలిపిస్తాం

● మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌ను పార్టీ జిల్లా అధ్యక్ష బాధ్యతలు,నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతల నుంచి తొలగించాలి ● జిల్లాలో బీఆర్ఎస్ బలడాలంటే బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి రంజిత్ రెడ్డిని మరోసారి గెలిపించాలి ● బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షులు భూమోల్ల కృష్ణయ్య వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (జనవరి29):రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్ రెడ్డిని రెండవసారి చేవెళ్ల పార్లమెంట్ సభ్యునిగా భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షులు భూమోళ్ల కృష్ణయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... డిసెంబర్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో అభ్యర్థిని మార్చి ఉంటే,టికెట్ కొత్తవారికి ఎవరికి ఇచ్చిన, భారీ మెజార్టీతో వికారాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలిచేదన్నారు.వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అహంకారంతో వ్యవహరించడం, ప్రజల్లో ఆయనపైన తీవ్ర వ్యతిరేకత ఉండటంతో, అలాగే ఆయనకు రాజకీయ అనుభవం లేకపోవడం, పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఉండి వికారాబాద్ నియోజకవర్గంలో గ్రూపులు ఏర్పాటు చేయడం, పార్టీ సీనియర్ నాయకులను, ఉద్యమకారులను, విస్మరించడం, వికారాబాద్ నియోజకవర్గాన్ని పైనుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేయకపోవడం, పార్టీలో రియల్ ఎస్టేట్ వ్యాపారులకే అధిక ప్రాధాన్యత నివ్వడం, ఇతర పార్టీల నుండి వచ్చిన వారికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం, నామినేటెడ్ పోస్టులను వారికే ఇవ్వడం, పార్టీ పదవులు కట్టా పెట్టడం, నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కన్నా ,తన వ్యక్తిగత అభివృద్ధికి, ప్రచారానికి, అధిక ప్రాధాన్యత నివ్వడం, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పనిచేసిన ఉద్యమకారులను అవమానపరచడం, ఆనంద్ అహంకారం వల్ల అనేకమంది పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, తల్లి లాంటి బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం , ఎన్నికల్లో ఒకే సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం, లాంటి అనేక కారణాలవల్ల ఓటమిపాలు కావడం జరిగిందని, మళ్లీ భవిష్యత్తులో ఇలాంటి లోటుపాట్లు లేకుండా పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, బాధ్యత తీసుకొని రెండవసారి చేవెళ్ల పార్లమెంట్ సభ్యునిగా డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడం ఖాయం అన్నారు. పార్లమెంట్ ఎన్నికల కన్నా ముందే వికారాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జిగా ఉన్నా ఆనంద్ ను మార్చాలని, కొత్త వారికి ఇవ్వాలని,జిల్లా పార్టీ అధ్యక్ష పదవిని కూడా మార్చి కొత్తవారికి, సమర్థులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మాజీ ఎమ్మెల్యే ఆనంద్ పైన ప్రజల్లో, పార్టీ కార్యకర్తల్లో, పార్టీ ప్రజాప్రతినిధుల్లో, నాయకుల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్న విషయాన్ని పార్టీ అధిష్టానం గమనించాలని విజ్ఞప్తి చేశారు. మళ్లీ ఆనంద్ ని నియోజకవర్గ ఇన్చార్జిగా, పార్టీ జిల్లా అధ్యక్షునిగా కొనసాగిస్తే మళ్లీ పార్టీకి నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రంజిత్ రెడ్డి పార్లమెంట్ సభ్యులుగా రెండవసారి భారీ మెజార్టీతో గెలవాలంటే అందర్నీ కలుపుకొని పోవాలని, అన్ని వర్గాల నాయకులకు ప్రాధాన్యత నివ్వాలని, ఒకే సామాజిక వర్గానికి ప్రాధాన్యత నిస్తే ఇబ్బందులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో మళ్లీ పార్టీకి పునర్ వైభవం రావాలంటే ఎంపిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన తెలిపారు.

## ఫిర్యాదులపై అధికారులు సత్వరమే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

● ప్రజావాణి కార్యక్రమానికి 129 ఫిర్యాదులు
● మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జనవరి,29): జిల్లా కాలెక్టరేట్ లో ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులపై అధికారులు సత్వరమే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ,లా ఆఫీసర్ చంద్రావతి లతో కలిసి 129 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

★ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 29):విద్యార్థులు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఉన్నత లక్ష్యాలవైపు ముందుకుసాగాలని డీసీసీ ఉపాధ్యక్షులు బొలుసాని బీరెడ్డి అన్నారు. సోమవారం కుల్కచర్ల మండలం కుస్మసముద్రం ఉన్నత పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు కష్టంతో కాకుండ ఇష్టపడి చదవాలని అప్పుడు మాత్రమే అనుకున్న లక్ష్యాలను సాదించగలుగుతామని పెర్కొన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి భరత్ కుమార్ సేవలు అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ఇట్టి స్టడీమెటీరియల్ను సద్వినియోగం చేసుకుని పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభను కనభర్చి మంచి ఫలితాలను సాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, పాఠశాల చైర్మన్ చెన్నయ్య, గ్రామ



విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేస్తున్న నాయకులు.

యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సత్యం, బాబు, శ్రీరాం, సాయన్న, కొండయ్య, రాఘవేందర్, బాలకృష్ణ, ఎండీ. షరీఫ్, ఎం.డీ సాజీజ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## గుర్రంపీరు జాతరలో పాల్గొన్న ఎంపీపీ



చౌదరిగూడ, మేజర్ న్యూస్ (జనవరి 29) : చౌదరిగూడ మండలంలోని గుర్రంపల్లి గుర్రంపీరు జాతరలో ఎంపీపీ సన్వల్లి యాదమ్మపెంటయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుర్రంపీరుకు దట్టీలు కప్పి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా గుర్రంపీరు వెలుగొందుతుందన్నారు. చిన్నారులకు ఏమైనా గాలిసోకినా, మారం చేసినా ఇక్కడకు తీసుకొచ్చి పీరు కిందనుంచి తీస్తే సకల పీడలు తొలగుతాయన్నారు. ప్రజలంతా సుఖసంతోషాల మధ్య జీవించేలా భగవంతుడు చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తనయుడు ఆంజనేయులు, పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యాచారంలో ఒకే కుటుంబానికి ఇద్దరికీ స్టాఫ్ నర్సు ఉద్యోగం

▶▶ నిరుపేద కుటుంబాలకు వీరిద్దరూ ఆదర్శం ▶▶ హర్ష వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు ▶▶ చదువుకుంటే,. ఏదైనా సాధించవచ్చు

▶▶ చదువుకి పేదరిగానికి అడ్డు కాదు



యాచారం మేజర్ న్యూస్ (జనవరి 29): యాచారం మండల కేంద్రంలో కీర్తిశేషులు భూతరాజు ముత్యాలు భారతమ్మ దంపతులకు చెందిన ఒకే కుటుంబంలో ప్రభావతి. రేఖా దేవి స్టాఫ్ నర్సులు ప్రభుత్వ ఉద్యోగాలు రావడం జరిగింది. యాచారం మండల ప్రజలు వీరిద్దరికీ ఉద్యోగాలు రావడం హర్ష వ్యక్తం చేస్తున్నారు. సోమవారం అనంతరం మండల కేంద్రంలో టీ స్టాల్ . మార్కెట్లో ప్రతి ఒక్కరి నోట నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అంటే ఒక గొప్ప అవకాశం అని రుజువు చేశారు. చదువుకుంటే కచ్చితంగా ఏ ఉద్యోగమైనా సాధించవచ్చు అని రుజువు చేశారు. పేదరికానికి... చదువుకి అడ్డు కాదని అన్నారు. సమయాన్ని వృాఎధా చేసుకోకూడదు. అమ్మాయిలతో పాటు పురుషులు కూడా బాగా చదువుకోవాలి. ప్రతి ఒక్కరూ విద్య లో రాణించి.. సమాజానికి తోడ్పడాలని కోరుకుంటున్నారు.

## డి.కె అరుణపై వంశీచంద్‌రెడ్డి ఆరోపణలు హాస్యాస్పదం

– బిజెపి దళితమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నింగ్యారి యాదగిరి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 29): ఉమ్మడి ఆంధ్రపదేశ్ ప్రభుత్వ హాయంలో మంత్రిగా పనిచేసిన నేడు బిజెపి జాతీయ నాయకురాలిగా కొనసాగుతున్న డి.కె. అరుణమ్మెపై కాంగ్రెస్ నాయకులు వంశీచంద్‌రెడ్డి ఆరోపణలు హస్యాస్పదమని బిజెపి దళితమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నింగ్యారి యాదగిరి అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవీర్భావ అనంతరం 2014 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల కల్వకుర్తి అసెంబ్లీ రీపోలింగ్‌లో డి.కె అరుణమ్మ అండదండలతోనే ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందిన విషయం మరువొద్దని నింగ్యారి హితవుపలికారు. బిజెపి జాతీయ నాయకురాలు డి.కె అరుణపై కాంగ్రెస్ నేత వంశీచంద్‌రెడ్డి చేసిన ఆరోపణలపై సోమవారం నింగ్యారి యాదగిరి మాట్లాడుతూ డి.కె అరుణను విమర్శించే స్థాయి వంశీచంద్‌రెడ్డికి లేదన్నారు. ఆమెపై వంశీచంద్‌రెడ్డి చేసిన ఆరోపణలను భారతీయ జనతాపార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

## అందరి సహకారంతో గ్రామాభివృద్ధి

### సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 29) : గ్రామస్థాయి సిబ్బందితో పాటు గ్రామస్థుల అందరి సహకారంతో అభివృద్ధి సాధ్యమవుతుందని సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఆరుట్ల గ్రామంలో వాటర్ షెడ్ నిధులు రూ.10 లక్షలు, గ్రామపంచాయతీ నిధులు రూ. 20 లక్షలతో బస్ షెల్టర్ నిర్మాణం, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రానున్న కాలంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్, ఎంపీటీసీలు కావలి శ్రీనివాస్, చీరాల రమేష్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, వార్డు సభ్యులు చీమర్ల గాలమ్మ, నూకం మమత, దూసరి రమేష్, ఎండీ సద్దాం, రావుల కవిత జంగయ్య, మానిపాటి వెంకటేష్, రావుల అండాలు భాషయ్య, ఎన్నుదుల స్వప్న సురేష్, పంబాల శివ, పిఏసిఎస్ డైరెక్టర్ కొంగర జనార్ధన్ రెడ్డి గ్రామస్థులు పాల్గొన్నారు.

## కుందేల్‌కుంటతండాలో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జనవరి 29) : ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కుందేల్‌కుంటతండాలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజల సౌకర్యార్థం నూతన గ్రామ పంచాయతీని నిర్మించడం జరిగిందని, ప్రజలు, గ్రామ పాలకులు ప్రజలకు ఉత్తమమైన సేవలు అందజేయాలన్నారు. అదేవిధంగా బూర్గుల గ్రామ పంచాయతీలో సర్పంచ్ అరుణ శివకుమార్‌తో కలిసి పశువైద్యశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వినయ్‌కుమార్, ఎంపీపీ ఖాజాఇద్రీస్, జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు బాల్‌రాజ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జంతు హింసకు పాల్పడకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉండాలి

**మొదటిపేజీ తరువాయి...**

అదేవిధంగా పశువులను , జంతువులను రవాణా చేసే క్రమంలో తప్పనిసరిగా జంతు రవాణా నిబంధనలను పాటించాలని అన్నారు. వీధులలో తిరిగే కుక్కలు, పిల్లులు, ఆవులు తదితర జంతువుల పట్ల కరుణతో వ్యవహరించి వాటికి ఆహారం, త్రాగునీరు అందించాలని వాటిని హింసకు గురి చేయకూడదని, పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రోగ నిరోధక టీకాలు వేయించాలని కోరారు.పెంపుడు జంతువులను అమ్ముట, కొనుట వాటి సంతాన అభివృద్ధి ( బ్రీడింగ్ )చేయడం ద్వారా వ్యాపారం చేయువారు తప్పని సరిగా జంతు సంరక్షణ బోర్డు నుండి రిజిస్ట్రేషన్ పొందాలని సూచించారు.నిబంధనలు ఉల్లంగించినట్లయితే శిక్షార్హులు అవుతారాని తెలిపారు.అలాగే ప్రజలు తినుబండారాలు కలిగిన ప్లాస్టిక్ కవర్లను రోడ్డు ప్రక్కన మరియు ఆరు బయట పడేయరాదని, జంతువులు అట్టి ప్లాస్టిక్ కవర్లు, సంచులు తినడం వలన చనిపోయే ప్రమాదం ఉందని తెలిపారు.అనంతరం వివిధ గవర్నమెంట్ పాఠశాలల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో జంతు సంరక్షణ, సంక్షేమం పై నిర్వహించిన వ్యాస రచన పోటీలో గెలుపొందిన 6,7,8,9 మరియు 10 వ తరగతి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, పశుసంవర్ధక శాఖ అధికారి అనిల్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫర్నీచర్ కోసం రూ. 5లక్షల విరాళం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 29) ః చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫర్నీచర్ కోసం జడ్పీటీసీ సభ్యురాలు మర్పల్లి మాలతిక్రిష్ణారెడ్డి రూ. 5లక్షలు స్వంత నిధులు సోమవారం బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు చేతుల మీదుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల యాజమాన్యంకు అందజేశారు. విద్యార్థుల చదువులకు అవసరమయే విధంగా మంచి మనస్సుతో ముందుకొచ్చి రూ. 5లక్షలు అందజేసిన చేవెళ్ల జడ్పీటీసీ సభ్యురాలును మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డిలు అభినందించారు.

## పుస్తక పఠనంతో విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం పెరుగుతుంది



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 29): పుస్తక పఠనంతో విద్యార్థులలో విషయ పరిజ్ఞానం పెరుగుతుందని కాకి సదానంద ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం కందుకూరు మండలం అన్నోజిగూడ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు పోటీ పరీక్షల పుస్తకాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...కందుకూరు విరేశలింగం పంతులు చెప్పిన 'చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కాని ఒక మంచి పుస్తకం కొనుక్కో" అని మంచి సూక్తి ప్రతి ఒక్కరు ఆలోచింపజేస్తున్నారు. గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాలు, వార్త పత్రికలు అందజే విధంగా కృషి చేస్తాని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం, సిటిజన్ కౌన్సిల్ కోఆర్డినేటర్ డిల్లి శివకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగంపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

### పాల్గొన్న సర్పంచ్ పెర్క వినోద మూర్తి



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 29) : మండలంలోని లింగంపల్లి గ్రామంలో సోమవారం శంకరం కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సర్పంచ్ పెర్క వినోద మూర్తి ప్రారంభించారు. కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను, కంటి అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోకి వచ్చి ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల శంకరం కంటి ఆసుపత్రి యాజమాన్యానికి, వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బూర్గు ఐలేష్ యాదవ్, గ్రామస్థులు అమ్మనబోల్ భరత్ రెడ్డి, మైలారం ప్రవీణ్ ముదిరాజ్, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.



కాప్రా డివిజన్ డివిజన్ పరిధిలోని సిందూర్ కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీలలో అంతర్గత సిసి రోడ్లకు సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రెడ్డి,కార్పొరేటర్ స్వర్ణ రాజ్ లు శంకుస్థాపన చేశారు .అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణితో కలిసి రాన్నున్న రోజుల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ వర్క్స్, పార్కులు, కమ్యూనిటీ హాల్ పెండింగ్లో ఉన్న పనులను చేపడతామని, ప్రజల ఫిర్యాదులపై అవసరమైన సమయంలో స్పందిస్తామని హామీ ఇచ్చారు.

# అట్రాసిటీ కేసులలో అధికారులు నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి

● జిల్లాలో అట్రాసిటీ కేసులను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలి ● మేడ్చల్ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ గౌతం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జనవరి,29):అట్రాసిటీ కేసుల్లో అధికారులు పూర్తి నిబద్ధతతో తమ విధులు నిర్వర్తించాలని,జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి వాటిని తక్షణమే పరిష్కరించి బాధితులకు వెంటనే న్యాయం చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, మేడ్చల్ జోన్ డీసీపీ నిఖితా పంత్, జిల్లా అదనపు కలెక్టర్ జయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, రాచకొండ, సైబరాబాద్ పోలీసు అధికారులు కమిటీ సభ్యులు తదితరులతో కలిసి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతం మాట్లాడుతూ... ప్రభుత్వం చేపట్టే పౌరహక్కుల రక్షణ చట్టం (ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్) పీసీఆర్), అట్రాసిటీ నివారణ చట్టం (ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ పీవోఏ) చట్టాలను ఖచ్చితంగా అమయ్యేలా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులకు సూచించారు.జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను తక్షణమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఈ కేసులకు సంబంధించి రాచకొండ, సైబరాబాద్ పోలీస్ అధికారులు తమతమ పరిధిలో ఇప్పటి వరకు ఉన్న కేసుల వివరాలు వాటి పురోగతిపై కలెక్టర్ ప్రత్యేకంగా అడిగి తెలుసుకొన్నారు. ఈ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఏమాత్రం పెండింగ్లో ఉంచరాదని ఆయన సూచించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ కేసులపై విచారణ చర్యలను వేగవంతం చేసి సకాలంలో బాధితులకు న్యాయం జరిగేలా అధికారు లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. దీంతో పాటు అధికారులు ఎఫ్ఐఆర్ కేసులు నమోదు అయిన వెంటనే విచారణ దశలో ఉన్న బాధితులకు నిబంధనల మేరకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సభ్యులను ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. అట్రాసిటీ కేసుల్లో అధికారులు పూర్తి నిబద్ధతతో తమ విధులు నిర్వర్తించాలని కలెక్టర్ గౌతమ్ అధికారులకు సూచిం చారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ శరత్ చంద్రారెడ్డి మాట్లాడుతూ... అట్రాసి టీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు చూడాలని అందు కు సంబంధించి కేసులు పెండింగ్ ఉండకుండా త్వరితగతిన పూర్తయ్యేలా చూడాల్సిందిగా సమావేశంలో పేర్కొన్నారు. కేసులు పెట్టిన వారిపై రకరకాల ఒత్తిడులు వస్తుంటాయని దీనిని దృష్టిలో పెట్టుకొని వారికి పోలీసు లు, ఇతర శాఖలు అండగా నిలవాలని ఆయన స్పష్టం చేశారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు లేకుండా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ విషయంలో కేసులు నమోదైన వెంటనే త్వరితగతిన దర్యాప్తు ప్రారంభించి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డీసీపీ నిఖితపంత్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, రాచకొండ, సైబరాబాద్ పోలీసు అధికారులు, జిల్లా ఏస్సి,ఏస్టి కమీటీ మెంబర్లు వెంకటేష్, ధనరాజ్ నాయక్, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి వినోద్, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్‌పిఆర్‌డి క్యాలెండర్ ఆవిష్కరణ



ఏపిఆర్‌డి దోమ మండల కమిటీ

దోమ, మేజర్ న్యూస్ (జనవరి 29)ః దోమ మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంపిఓ సోమలింగం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు యాదవ రెడ్డి, అనంతయ్య, రమేష్ గౌడ్ బంగ్లా యాదయ్యా గౌడ్, సూపర్డెంట్ నరేందర్ మరియు ఎన్ పీఆర్ డి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. సమాజంలో ప్రతి ఒక్కరు అంగవైలక్యం పట్ల అవగాహనా కలిగి ఉండాలని, వికలాంగుల సంక్షేమనీ కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం అనేక చట్టాలను అమలు చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో వికలాంగులకు 5శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వికలాంగులను అవమాన పరిచే విధంగా మాట్లాడడం 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం నేరమని అన్నారు. అంగవైకల్యం శరీరానికే తప్ప ప్రతిభకు కాదని అనేక మంది నిరూపించారాని అన్నారు. వైఖల్యం ఉన్న పట్టుదలతో ముందుకు వెళ్లాలని సూచించారు. వైఖల్యం కలిగిన పిల్లలు చదువుకునే విదంగా తల్లిదండ్రులు ప్రోత్సాహించాలని అన్నారు. వికలాంగుల కోసం ఉన్న చట్టాలు, జీవో ల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు వినియోగించుకుని అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని అన్నారు. జిల్లాలో ఉన్న వికలాంగులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. 2024 నూతన సంవత్సరం క్యాలండర్ ను ఎన్ పి ఆర్ డి ముద్రించడం అభినందననీయమని అన్నారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తినడం ద్వారా అంగవైకల్యాన్ని నిర్మూలించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ. పి.ఆర్.డి జిల్లా అధ్యక్షులు జె .దశరథ్ కే సావిత్రమ్మ జిల్లా మహిళా కన్వీనర్ , ఏ.ఆనంద్ మండల అధ్యక్షులు, జి. రాజు మండల కార్యదర్శి, ఉపాధ్యక్షులు ఎం. వెంకటయ్య, వీ. నర్సింలు, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డీలర్లు సమయపాలన పాటించాలి

● ఈ కేవైసీ పూర్తి చేయాలి ● తాండూర్ తాసిల్దార్ తారా సింగ్

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 29)ః బినామీ డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాండూర్ తాసిల్దార్ తారా సింగ్ పేర్కొన్నారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో తాండూరు మండల పఠన డీలర్లకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాండూర్ తాసిల్దార్ తారా సింగ్ మాట్లాడుతూ... ప్రతి రేషన్ కార్డ్ డీలర్ ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించాలని అదేవిధంగా డీలర్ సమయపాలన పాటించాలని ప్రతి నెల 25వ తారీకు వరకు రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. మండలంలో ఎక్కడైనా బినామీ డీలర్ ఉన్నచో వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తామని తెలిపారు. రేషన్ దుకాణంలో రేషన్ డీలర్ లేదా కుటుంబ సభ్యులు మాత్రమే దుకాణం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప



తాసిల్దార్ విజయేందర్, ఆర్ ఐ బాలరాజ్ డీలరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్‌లో జూనియర్ కళాశాలకు స్థలాన్ని పరిశీలించిన కడ చైర్మన్ వెంకట్ రెడ్డి



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 29)ః మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు దౌల్తాబాద్ కేంద్రంలో ఉన్న అసైన్మెంట్ భూములను ప్రభుత్వ జూనియర్ కళాశాల కొరకు కడ చైర్మన్ తనిఖీ చేశారు. అదేవిధంగా నీటూరు గ్రామంలో రెసిడెన్షియల్ స్కూల్ కొరకు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల కొరకు వెంటనే సర్వే నిర్వహించి కళాశాలకు స్థలం సేకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయ్ కుమార్ ఆర్ ఐ చంద్రశేఖర్ సర్వేర్ మురళి ఎంపిటిసి మంజుల దస్తప్ప కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటరావు మాజీ వైస్ ఎంపీపీ బోడి వెంకట్ రెడ్డి ఓలిగిరి మహిపాల్ పిఎసిఎస్ డైరెక్టర్ ఆశప్ప సూరారం సాయిలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలకు ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన 'కడా' ప్రత్యేకాధికారి



పాత కొడంగల్‌లో ప్రభుత్వ స్థలాల గురించి అధికారులతో అడిగి తెలుసుకుంటున్న కడా ప్రత్యేకాధికారి

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 29): సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ ఆథారిటీ ప్రత్యేకాధికారి కే.వెంకట్‌రెడ్డి కొడంగల్ మండలంలో ప్రభుత్వ స్థలాలను అధికారులతో కలిసి పరిశీలించారు. సోమవారం మండలంలోని పాత కొడంగల్‌లో గల గిరిజన బాలుర గురుకుల పాఠశాల పరిసర ప్రాంతాల్లో తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, అధికారులు, సర్వేయర్‌తో కలిసి ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. గురుకుల పాఠశాలలు ఒకే దగ్గర ఉండాలనే ఉద్దేశంతో పాత కొడంగల్ పరిసర ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలల నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలను పరిశీలించినట్లు తెలిపారు.

# వజ్రోత్సవాలను జయప్రదం చేయాలి

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 29): ఈ నెల 30న కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండలం చిలుముల్ మైలారంలో శ్రీ గీతా జ్ఞాన గురుభక్త మండలి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీశ్రీశ్రీ జగద్గురు రాములు (నంబి) 75వ వజ్రోత్సవాలను జయప్రదం చేయాలని శ్రీ జగద్గురు రామ బ్రహ్మనంద స్వామి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వజ్రోత్సవాల్లో భాగంగా ఈ నెల 30 నుంచి వచ్చే నెల 1 వరకు శాంతి యజ్ఞం, శ్రీ గీతా జ్ఞాన యజ్ఞం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. స్వామివారి మేలు కొలుపు, నామ సంకీర్తన, ధ్యానము, పూజా తీర్థము, శాంతి యజ్ఞం, గీతా యజ్ఞం, హారతి, తీర్థము, భజన వితరణ, ఇష్టాగోష్టి, సంధ్యావందనము, హారతి, భజన, యజ్ఞ పూర్ణాహుతి, శ్రీరామ గురు లీలామృతము (శ్రీగురుచరిత్ర) పుస్తక ఆవిష్కరణ, శ్రీ కృష్ణ భగవానుడి ఊరేగింపు తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# ఎస్పీ ఎన్. కోటిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన యాలాల ఎస్ఐ పి. శంకర్



యాలాల్, మేజర్‌న్యూస్ (జనవరి 29)ః మండల కేంద్రంలోని యాలాల పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ పి. శంకర్ సోమవారం వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డితో మర్యాదపూర్వకంగా కలిశారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు చేపట్టి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన చేయాలన్నారు. క్రైంపైన ఉమెన్, ఎస్సీ ఎస్టీల నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు. గ్రామాల్లో సిసి కెమేరాల ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల్లో మమేకమయ్యేలా పోలీసుల పని తీరు ఉండాలని సూచించారు. గ్రామ ప్రజలతో ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థతో సమన్వయం చేసుకుని నేరాలు తీవ్రం అణచి వేయాలన్నారు.

# తనను గెలిపించిన మహేశ్వరం ప్రజల గొంతుకగా ఉంటా...

- సబితా రెడ్డిగెలిపించిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తా..
- ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతానన్నారు
- మాజీ విద్యాశాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 29); తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన మహేశ్వరం నియోజకవర్గం ప్రజల గొంతుకగా ఉంటానని ప్రజలు తనపై ఉంచిన బాధ్యతను నెరవేరుస్తానని మాజీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని ఆర్కేపురం ఖిలా మైసమ్మ దేవాలయం, కర్మన్ఘాట్ ఆంజనేయస్వామి దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... మూడోసారి శాసన సభ్యురాలుగా గెలిపించిన ప్రజలకు మరింత బాధ్యతగా ఒక సేవ కురాలుగా సేవ చేస్తా అన్నారు. నాపై చూపుతున్న ఆదరాభిమానాలు ఎప్పటికీ మరిచిపోను అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎస్ వై ఆర్ గార్డెన్లో జరిగిన విజయోత్సవ సభలో పాల్గొని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడారు..., గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధిని చూసి గెలిపించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు . రానున్న ఎన్నికల కాలం అని ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ



అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నన్ను గెలిపించిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో ప్రతి కాలనీలో ప్రతి భస్తీ లో పర్యటిస్తానని ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం పంచుకుంటానని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళతానని అందరికీ అండగా ఉంటానని అన్నారు. తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు కలిసి సబితా ఇంద్రారెడ్డి ని ఘనంగా సన్మానించారు. వారందరికీ సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానని, నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మహేశ్వరం కందుకూరు మండలాలు జల్పల్లి తుక్కుగూడ మున్సిపాలిటీలు బడంగ్పేట్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లు సరూర్నగర్ ఆర్కే పురం డివిజన్లో బీఆర్ఎస్ శ్రేణులు ప్రజాప్రతినిధులు నాయకులు అనుబంధ సంఘాల నేతలు ప్రజలు, కాలనీవాసులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- ప్రజావాణికి 205 దరఖాస్తులు



వికలాంగుని నుంచి దరఖాస్తు స్వీకరిస్తున్న కలెక్టర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్ (జనవరి29):ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మంది రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమ ంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చేసిన ప్రజా సమస్యలపై 205 ఫిర్యాదులను ఆయన స్వీకరించారు.వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేసి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, అధికారులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

# కలెక్టరేట్లో ఈవీఎంల డెమోను ప్రారంభించిన కలెక్టర్ నారాయణ రెడ్డి

## జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో ఈవీఎంల డెమో ఏర్పాటు



ఈవీఎం డెమోలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (జనవరి29): ఈవీఎంల పై ఓటు హక్కు వినియో గించుకునే విధానాన్ని తెలియపరిచే విధంగా కలెక్టర్ కార్యాలయంలో డెమో ఈవీఎం ప్రదర్శన ను జిల్లా కలెక్టర్ సి.నారా యణరెడ్డి ప్రారంభిం చారు. సోమవారం కలెక టర్ కార్యాలయంలో ఏర్పా టు చేసిన డెమో ఈవీఎం పై ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలనే విధానాన్ని కలెక్టర్ నారాయణ రెడ్డి ఈవీఎంపై ఓటు వేసి తెలియజేశారు.జిల్లా కలెక్టర్ కార్యా లయంతో పాటు జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో ఈవీఎం ప్రదర్శనశాల లను ఏర్పాటు చేసి ప్రజలకు దీనిపై అవగాహన కల్పించినట్లు ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సర్పంచుల పనితీరు భేష్...!

- గ్రామాల అభివద్ధిలో వారి కృషి అమోఘం
- చాలా మంది సర్పంచులు అప్పులు చేసి అభివద్ధి చేశారు
- సర్పంచులు చేసిన పనులకు ఎంబీలు చేసే బాధ్యత అధికారులదే
- బిల్లుల చెల్లింపుపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాం
- జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(జనవరి29):జిల్లాలో ఐదేళ్ల పదవీ కాలంలో గ్రామాల అభివృద్ధికి సర్పంచులు చేసిన కృషి మరువలేనిదని జడ్పీ చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి అన్నారు. వారి పనితీరు చాలా బేషుగ్గా ఉందని కొనియాడారు. జిల్లాలో చాలా మంది సర్పంచులు తమ గ్రామాల అభివృద్ధి కోసం తమ సొంత భూములు అమ్ముకున్నారని, మరి కొందరు అప్పులు చేసి పనులు చేశారని అన్నారు.నేటితో సర్పంచుల పదవీకాలం ముగుస్తునందున బాగా కష్టపడి పనిచేసిన సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాంటి సర్పంచులకు సంబంధిత ఇంజినీర్లు, పంచాయతీ అధికారులు ఎంబీ రికార్డులు చేసి ఇవ్వాలని అధికారులకు సూచించారు. వీరికి పెండింగ్ బిల్లుల చెల్లింపుపై ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసికెళ్లినట్లు తెలిపారు. ఎంతో మంది కష్టపడి గ్రామాలను ఉన్నతంగా తీర్చిదిద్దారని, కొన్ని గ్రామాల సర్పంచులు అప్పటి ఎమ్మెల్యేల అండతో అక్రమాలకు పాల్పడినట్లు మండిపడ్డారు. అలాంటి వారికి తన మద్దతు ఉండదని స్పష్టం చేశారు. బషీరాబాద్ మండలం బాద్లాపూర్ సర్పంచ్ నీలిభాయి అభివృద్ధి చేసి అప్పుల పాలైతే అడ్డమీద కూలీ పనిచేయడం తనను ఎంతగానో బాధించిందని అన్నారు. ఇలాంటి సర్పంచ్లు ఎంతో మంది ఉన్నార ని ఆమె పేర్కొన్నారు. ఇలా చాలా మంది సర్పంచులు కూలీ పనులు, వ్యవసాయ పనులు చేశారన్నారు. గ్రామం అభివృద్ధి కోసం ఎంతో మంది కష్టపడి పనిచేసిన సర్పంచులు తమ పదవీ నుంచి దిగిపోయే ముందు ఆయా గ్రామాల ప్రజలు పౌర సన్మానాలు చేయాలని పిలుపునిచ్చారు. ఐదేళ్ల పాటు చిత్తశుద్ధితో పనిచేసిన సర్పంచుల సేవలను ప్రజలు కూడా గుర్తించుకోవాలని కోరారు.

# ఎంపీడీఓ కార్యాలయంలో అభివృద్ధి నూతనీకరణ పనుల ప్రారంభం



అభివృద్ధి నూతనీకరణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

షాద్నగర్, మేజర్ న్యూస్ (జనవరి 29) : ఫరూఖ్నగర్ మండల పరిషత్ కార్యాలయంలో అభివృద్ధి నూతనీకరణ పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్లాక్ ఆఫీస్ ఆవరణను మరింత నూతనీకరించే ఉద్దేశ్యంలో భాగంగా పనులు ప్రారంభించామన్నారు. ప్రజలకు పాలనను మరింత సుగమమం చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఖాజాఇద్రీస్, జెడ్పీటీసీ వెంకట్రాం రెడ్డి, సింగిల్విండో చైర్మన్ బక్కన్నయాదవ్, ఎంపీడీఓ వినయ్కుమార్, ఎంపీటీసీ భార్గవ్కుమార్, బాబర్ఖాన్, అన్నారం సర్పంచ్ రాములు గౌడ్తో పాటు ఆయా గ్రామాల సర్పంచ్లు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లాలో సైబర్ నేరాల పైన ప్రత్యేక దృష్టి పెట్టాం
- జిల్లాలో ప్రజలు సైబర్ నేరాలపైన అవగాహనా పెంచుకొని,సైబర్ నేరగాళ్ల వలలో పడొద్దు
- జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(జనవరి29):సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తెలిపారు.జిల్లాలో సైబర్ నేరలను తగ్గించాలనే అనే సంకల్పం తో జిల్లాలో సైబర్ సెక్యూరిటీ వింగ్ను మరింత పటిష్టం చేయడం జరిగిందన్నారు.వికారాబాద్ జిల్లా సైబర్ సెక్యూరిటీ వింగ్ ఇంచార్జ్గా డీయస్పీ హనుమంత్ రావు, సీఐ వీరప్రసాద్ల అద్వర్యంలో జిల్లా లోని ప్రతి పోలీస్ స్టేషన్లలో సైబర్ క్రైం కేసులలో అధికారులకు సహాయకారులుగా సైబర్ వారియార్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కోన్నారు.జిల్లాలో సైబర్ సెక్యూరిటీ వింగ్ ద్వారా జిల్లాలోని ప్రజలలో అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం, సైబర్ క్రైం జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు మొదలగు విషయాల గురించి ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. తక్కువ పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని, ఆన్లైన్లో వస్తువులు తక్కువ ధరకు వస్తాయని, ఆన్లైన్ లోన్ ఫ్రాడ్స్ ఇలా రకరకాలుగా సైబర్ నేరగాళ్ళు ప్రజలను మోసాలు చేస్తున్నారని తెలిపారు. దయచేసి జిల్లా ప్రజలు సైబర్ నేరాలపైన ప్రత్యేక దృష్టి పెట్టి అవగాహనను పెంచుకోని సైబర్ నేరస్థుల వలలో పడకూడదని ఆయన వెల్లడించారు.ఎవరైనా సైబర్ నేరగాళ్ల వలలో పడి డబ్బులు పోగొట్టుకున్న, వారి నుండి బెదిరింపులకు గురి అయినా వెంటనే పోలీస్ అధికారులకు గాని 1930 నెంబర్ కి లేదా www.cyber-crime.gov.in వెబ్ సైట్ లో పిర్యాదు చేయాలని ఆయన తెలిపారు.

# మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట ఎస్.ఎఫ్.ఐ నిరసన

**● పెండింగ్ స్కాలర్ షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ ● అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేత**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జనవరి,29): పెండింగ్లో ఉన్న రూ. 7,800 కోట్ల స్కాలర్షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఎస్.ఎఫ్.ఐ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సంఘం నాయకులు సోమవారం ఈ మేరకు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ... సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, పెండింగ్ లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు వెంటనే విద్యార్థులకు చెల్లించాలన్నారు. విద్యా రంగంలో ఖాళీగా ఉన్న 26 వేల ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని సంతోష్ కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా రెగ్యులర్ డిఈఓ లను, ఎంఈఓ లను, పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలనీ,అద్దె భవనాల్లో నిర్వహిసున్న వసతిగృహాలకు సొంత భవనాలు నిర్మించాలనీ,జూనియర్ కళాశాలలు లేని మండలాల్లో నూతన జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే, మేడ్చల్‌నియోజవర్గం కేంద్రంలో డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయాలన్నారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కార్తిక్,టి.అరుణ్,సుమంత, వంశీకార్తిక్, అవినాష్‌లు పాల్గొన్నారు.




# 31న కలెక్టరేట్‌లో జాబ్ మేళా

**జిల్లా ఉపాధి కల్పనా శాఖాధికారిణి ఎం.వై. నిర్మల**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జనవరి, 29): మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి కార్యాలయము ఆధ్వర్యంలో, ఈ నెల 31న బుధవారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జిల్లా కలెక్టరేట్ లోనీ రెండవ అంతస్తులో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి, కల్పన శాఖ అధికారిణి యం.వై. నిర్మల అన్నారు. సోమవారం ఆమె ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, ఈ జాబ్ మేళాలో స్విగ్గి, డి - మార్ట్, ఫ్లిప్ కార్ట్ తదితర ప్రైవేట్ కంపెనీలు ఇంటర్వ్యూ లు తీసుకుంటాయన్నారు. అభ్యర్థులు పది, ఇంటర్, డిగ్రీ, ఉత్తీర్ణులై ఉండాలన్నారు. 18 యేళ్ళ నుంచి 35 యేళ్ళ మధ్య వయస్సు గల, అర్హత, ఆసక్తి గల యువతి యువకులు www.nic.gov ఇన్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకొని, జాబ్ మేళా కు హాజరు కావాలన్నారు. పైన పేర్కొన్న కంపెనీల ప్రతినిధులు ప్రాథమికంగా ఇంటర్వ్యూలు తీసుకుంటారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్: 7386809422 కు సంప్రదించవచ్చుని ఆమె కోరారు.

# మెడిసిటీ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ నీలా శిల్పా**



షామిర్ పేట,మేజర్ న్యూస్( జనవరి, 29) మెడిసిటీ హాస్పిటల్ వారు అందిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ నీలా శిల్పా పేర్కొన్నారు. సోమవారం శామీర్ పేట్ మండలం, కొల్తూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ నీలా శిల్పా యాదగిరి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు, చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచ్‌కి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యల పై పరీక్షలు నిర్వహించారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ వైద్య శిబిరంలో 133 మందికి షుగర్, బీపీ, టెస్టులు చేయడం జరిగినది. ఆపరేషన్ అవసరము ఉన్న 56 మందిని నగరం లోని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉంచిన ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు ఒమార్, అభిషేక్,కావ్య, జాహ్నవి, దివ్య,మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, నాగార్జున, సత్యనారాయణ, శ్రావణి లు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్‌ల అక్రమ దందా

- కొరత పేరుతో హోటళ్లకు ఎక్కువ ధరతో విక్రయాలు
- గృహ వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తున్న గ్యాస్ ఏజెన్సీల సిబ్బంది
- ఎంఐఎం పార్టీ కొడంగల్ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 29): కొడంగల్ నియోజకవర్గంలో గ్యాస్ సిలిండర్‌ల అక్రమ దందా జోరుగా కొనసాగుతోందని ఎంఐఎం పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్ ఆరోపించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గృహ అవసరాలకు వినియోగించే రాయితీ సిలిండర్‌లను గ్యాస్ ఏజెన్సీల సిబ్బంది వ్యాపారులకు అమ్ముకుంటున్నారన్నారు. కోస్గి, బొంరాస్‌పేట్, కొడంగల్ పట్టణాల్లో గల ఇండెన్, భారత్ గ్యాస్ ఏజెన్సీల సిబ్బంది కొడంగల్ మున్సిపల్ పరిధిలోని హోటళ్లు, టిఫిన్ సెంటర్‌లు తదితరాల్లో గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్‌లను ఎక్కువ ధరలకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. వినియోగదారుడికి ఏడాదికి 12 గ్యాస్ సిలిండర్‌లను సరఫరా చేసేలా కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసిందని, ఇదే అదునుగా భావించినా గ్యాస్ ఏజెన్సీల సిబ్బంది రాయితీ గ్యాస్ సిలిండర్‌లను అధిక ధరలతో సొమ్ము చేసుకుంటూ వినియోగదారులను కొరత పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ దందా గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల అండతోనే యథేచ్ఛగా కొనసాగుతోందనే ఆరోపణలు ఉన్నాయన్నారు. వినియోగదారులు సిలిండర్ కోసం బుక్ చేసుకొని రోజుల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ప్రశ్నిస్తే కొరత ఉందని చెప్పడం పరిపాటిగా మారిందన్నారు. ఇదీలా ఉండగా 30 కిలో మీటర్లపైన దూరం ఉంటే రూ.10 వసూలు చేయాలనే నిబంధన ఉన్నా...ఏజెన్సీల సిబ్బంది అందుకు విరుద్ధంగా 30 కిలో మీటర్ల దూరంలోపు ఉన్న వినియోగదారుల ఇళ్లకు గ్యాస్ సిలిండర్ డెలివరి చేస్తే వినియోగదారుల నుంచి రూ.20 నుంచి రూ.50 వరకు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా వినియోగదారులకు సకాలంలో గ్యాస్ సిలిండర్‌లను సరఫరా చేయని పక్షంలో, సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

# తాండూరు ప్రజలకు రుణపడి ఉంటా...

- సీఎం జిల్లా కావడంతో తాండూరు మున్ముందు ఎంతో అభివృద్ధి
- చంద్రవంచలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



చంద్రవంచలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



తాండూరు, మేజర్‌న్యూస్ (జనవరి 29)ః తనపై నమ్మకంతో గెలిపించిన తాండూరు ప్రజలకు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరి ధిలోని అంతారం తండా, చంద్రవంచ గ్రామంలో రూర్బన్ నిధులు రూ. 40 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పం చాయతీ కార్యాలయాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... నా గెలుపునకు కృషి చేసిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటానన్నారు. ఎలక్షన్ సమయంలోనే రాజకీయం అని...ఆ తర్వాత పార్టీలకు అతితంగా గ్రామాభివృద్ధి చేసుకో వాలని సూచిం చారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి జిల్లా కావడంతో తాండూరు నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తానన్నారు. రెండు, మూడు రో జుల్లో అభివృద్ధి పనులు ప్రారంభించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనితా గౌడ్, జడ్పీటీసీ గాడి మంజుల,వైస్ ఎంపీపీ స్వరూపరెడ్డి, సర్పం చులు బొడ్డు శ్రీదేవి, సావిత్రి, నాయకులు రవిగౌడ్, వడ్డే శ్రీను, రాంచెం ధర్,బొడ్డు విజయ్, అంజిలయ్య, నర్సి ములు, సుదర్శ న్రెడ్డి, జగదీష్ రెడ్డి, విజయ్డు, నరోత్తంరావులు, వాసు పవార్, ప్రవీణ్ గౌడ్లు ఉన్నారు.



# మూడు వార్డులు మొత్తం సీసీ రోడ్స్

**★ సర్పంచ్ కె రాజిరెడ్డి**



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 29)ః దోమ గ్రామంచాయతీ పరిధిలోని మూడు వార్డుల్లో పూర్తి స్థాయిలో సిసి రోడ్లు చేపట్టినట్లు దోమ సర్పంచ్ కె.రాజిరెడ్డి తెలిపారు. సోమవారం రోజు రెండవ వార్డుల్లో సీసీ మిగిలి ఉన్న కొంత రోడ్ పనులను వార్డు సభ్యులు నిరిష తో కలిసి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కె. రాజిరెడ్డి మాట్లాడారు పంచాయతీ పరిధిలో నీ పన్నెండు వార్డుల్లో మైన్ రోడ్ కు లింక్ ఉన్న వార్డుల్లో సీసీ రోడ్లు వేశామని ఒకటి నుండి మూడూ వార్డులవరకు చిన్న చిన్న ఇళ్ల మధ్యలో ఉన్న పాదచారులకు సైతం నడవడానికి సీసీ వేశామని మిగతా వార్డుల్లో కుడా ఇంకొన్ని పూర్తి చేయడానికి ఉన్నాయనీ సర్పంచ్ కె.రాజిరెడ్డి తెలిపారు.